విశాలాంధ్ర కృష్ణా జిల్లా

వ్యవసాయ సంఘం మహాసభకు వెళ్లిన నేతలు

విశాలాంధ్ర-కూచిపూడి : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణా జిల్లా 23వ మహాసభకు పామర్రు నియోజకవర్గ నుంచి నాయకులు తరలివెళ్లారు. పెనమలూరు నియోజకవర్గంలోని ఈడుపుగల్లులో శనివారం జరిగిన ఈ సభకు కూచిపూడి, కోసూరు, వేములమడ, పెదముత్తేవి, కాజ, భట్లపెనుమర్రు ప్రాంతాల నుంచి వాహనాలపై తరలివెళ్లిన నాయకులు, కార్యకర్తలు మహాసభలో పాల్గొన్నారు. పామర్రు నియోజకవర్గ సిపిఐ సమితి కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు బోరు కాటి నరసింహారాజు, చందోలు నాగేశ్వరరావు, గ్రామ శాఖ కార్యదర్శులు నందం వెంకటేశ్వరరావు, కొండా నాగేశ్వరరావు, సభ్యులు దళపతిరావు వెంకటరామరాజు, లింగమనేని వెంకటేశ్వరరావు, ప్రాజర్ల మేల్ రాజు, బల్లా సుబ్బారావు, కర్రా నందీశ్వరరావు, మొవ్వ చంటి, జువ్వనపూడి రవి, మహిళా నాయకులు కొండేటి సలోమి, దగాని బుజ్జి, తదితరులు 23వ మహాసభకు హాజరైనారు.

ఈడుపుగల్లు మహాసభకు తరలివచ్చిన శ్రేణులు

విశాలాంధ్ర-ఉయ్యూరు: కంకిపాడు మండలం ఈడుపుగల్లులో శనివారం నిర్వహించిన ఏపీ 'వ్యవసాయ' కార్మిక సంఘం 23వ మహాసభలో హాజరైయ్యేందుకు పార్టీ శ్రేణులు, సామాన్య కార్యకర్తలు జిల్లా నలుమూలల నుంచి విరివిగా పాల్గొన్నారు. బీకేఎంయూ జెండాలు చేతపట్టుకొని వ్యాన్‌లు, ఆటోలో సభ ప్రాంగణంకు తరలివచ్చారు. మహాసభ విజయవంతం కావడంతో నిర్వాహక కమిటీని పలువురు అభినందించారు.

జాతీయ జెండాతో పోస్టల్‌శాఖ ర్యాలీ

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక హెడ్ పోస్టు అఫీస్ కార్యాలయం సిబ్బంది హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాతో శనివారం పోస్టల్‌శాఖ అధికారలతో కలిసి కళాశాలలో పట్టణంలో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఆజాద్‌కి అమృత్ వేడుకలలో భాగంగా తమ సిబ్బంది స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే నేడు భారతదేశ జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

సమగ్ర ఓటరు సర్వే వేగవంతం : తహశీల్దార్

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని 21 గ్రామపంచాయతీలోని 54 పోలింగ్ కేంద్రాలలో కొనసాగుతున్న సమగ్ర ఓటరు సర్వే కార్యక్రమాన్ని శనివారం మండల తహసీల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ పరిశీలించారు. ఆయా గ్రామాలలోని బిఎల్ ఓలు ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహిస్తున్న సమయంలో ఈయన పరిశీలించి వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో సర్వే నిర్వహిస్తున్నబి ఎల్ ఓలు పి.ఉమా మహేశ్వరరావు(కూచిపూడి), జి.ఫణిరాజేంద్ర(మొవ్వపాలెం)లు తీరు తెన్నులను పరిశీలించారు. అదే సమయంలో వారికి పలు సూచనలు ఇచ్చారు..

రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-కూచిపూడి : అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా మొవ్వ మండల ఇండియన్.రెడ్ క్రాస్ సొసైటీ, కూచిపూడి రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రవి ప్రకాష్ సిలికానాంధ్ర సంజీవని వైద్యాలయంలో నిర్వహించిన"రక్తదాన శిబిరం"23 మంది రక్త దానం చేసి పలువురు ప్రశంసలు పొందారు. ఈ శిబిరాన్ని సెంటిని హాస్పిటల్ (విజయవాడ) చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఏ రవికుమార్ (ఎండి) ప్రారంభించగా డాక్టర్ పట్టాభి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వైద్యనిపుణులు డాక్టర్ హనుమంతయ్య పర్యవేక్షణలో సిబ్బందిశిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు, కృష్ణాజిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి బవిరి శంకర ప్రసాద్ , కూచిపూడి రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కే రామాంజనేయులు, వి రవిబాబు, సంజీవిని వైద్యాలయం ఏవో జొన్నలగడ్డ హనుమకుమార్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కోనేరు రాజేంద్రప్రసాద్, దోనేపూడి శివరామయ్య, మద్దాల కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కోసూరు ఫిషర్ మెన్ సొసైటీ పాలకవర్గం ఏకగ్రీవం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం కోసూరులోని శ్రీపరుచూరి ప్రసాదరావుఫిషర్ మెన్ కోపరేటివ్ సొసైటీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ సిహెచ్ నాగబాబు (బంటుమిల్లి) తెలిపారు. ఐదు సంవత్సరాలు పాటు అధికారంలో కొనసాగే ఈ సొసైటీఅధ్యక్షునిగా మోపిదేవి శ్రీను, కార్యదర్శిగా విన్నకోట హరిబాబు లను సభ్యులు ఎన్నుకున్నారని చెప్పారు. డైరెక్టర్లుగా ఆవుల కోటేశ్వరరావు, అంకాని బసవయ్య, మురాల కృష్ణ, కొవ్విడి సుబ్రమన్యేశ్వర రావు, మురారి కోటేశ్వరరావు, దళపతిరావు కృష్ణ, నిడుమోలు వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. 34 మంది ఓటర్లు గల ఈ సొసైటీఎన్నికల సమయంలో శాంతి భద్రతలను పామర్రు సీఐ ఎన్ వెంకటనారాయణ, ఎస్ఐ డి సందీప్ తమ సిబ్బందితో నిర్వహించారు.

బీఎల్‌ఓలతో ఎన్నికల అధికారుల సమీక్ష

విశాలాంధ్ర-గుడివాడ : పట్టణ పరిధిలోని ఓట్లుకు సంబంధించి బూత్‌లెవల్ సిబ్బందితో ఎన్నికల అధికారులు పద్మావతి, మురళీకృష్ణ, గోపాలరావులు సమీక్షా సమావేశాన్ని నిర్వహించి పలు చూచనలు చేశారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో 72వ అసెంబ్లీ నియోజకవర్గంలోని 98 సెంటర్ల ఎన్నికల బూత్‌లెవల్ సిబందితో ఎన్నికల అధికారులు ఓట్లు వివారల పక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బూత్‌లెవల్ సిబ్బంది, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు స్టేడియంలో ఓపెన్ చెస్ పోటీలు

విశాలాంధ్ర-గుడివాడ : 11వ ఎన్‌టిఆర్ మెమోరియల్ అధ్వర్యంలో ఈ నెల 13న గుడివాడ స్కూల్స్ ఓపెన్ చెస్ పోటీలు నిర్వహిస్తునట్లు ఎన్‌టిఆర్ స్టేడియం కమిటి సంయుక్తా కార్యదర్శి పర్వతనేని ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆదివారం ఎన్‌టిఆర్ ఇండోర్ స్టేడియంలో జరిగే ఈ పోటీలను 2టౌన్ సిఐ బి.తులసీధర్ ప్రారంభించడం జరుగుతుందన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులను... ప్రభుత్వమే ఆదుకోవాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : అగ్రిగోల్డ్ సంస్థ వల్ల నష్టపోయిన బాధితులను జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి బివి చంద్రశేఖరరావు అన్నారు. స్థానిక ఈశ్వర్ రెసిడెన్షియల్ హాల్లో అన్ని పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం అగ్రిగోల్డ్ బాధితుల రౌండ్‌టేబుల్ సమావేశం అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కే.గగన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖరరావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ సంస్థ 2017 జనవరి నెలలో జప్తు చేశారని, సమస్త 8 రాష్ట్రాల్లో కలిపి 38 లక్షల మంది బాధితులు ఉండగా ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే 19 లక్షల మంది బాధితులు ఉన్నారని, దీంతో అనేకమంది ఏజెంట్లు, కస్టమర్లు రోడ్డున పడ్డారని ఆయన అన్నారు. జగన్మోహన్‌రెడ్డి సీఎం అయ్యి నాలుగేళ్లు పూర్తయిందని, అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరగలేదని ఆయన అన్నారు. వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సిలర్ దాదా మాట్లాడుతూ ఆడవాళ్లు అవసరానికి ఆదుకుంటాయని ఆశతో అగ్రిగోల్డ్ సంస్థలో డబ్బులు కట్టారని, జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సంస్థతో నష్టపోయిన బాధితులకు రూ.900 కోట్ల వరకు జమ చేశారని, మిగతా సొమ్ము కూడా జమ అయ్యేలా ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య(నాని) ద్వారా సీఎం దృష్టికి తీసుకెళ్తామని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ మాట్లాడుతూ కష్టపడి దాచుకున్న సొమ్మును ఆ సంస్థ బోర్డు తిప్పేసి ప్రజలను ఇబ్బంది పెట్టడం చాలా దారుణం అని, బాధితుల కోసం మనందరం కలిసి పోరాటం చేద్దామన్నారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కె రాజేష్ మాట్లాడుతూ బాధితులు చేసిన సుదీర్ఘ పోరాటాన్ని మనందరం అభినందించాలని అగ్రిగోల్డ్ సంస్థ చేసిన మోసానికి 600 మంది ఆత్మహత్య చేసుకున్నారని ఆయన అన్నారు. వీరు చేసే పోరాటాలకు మనందరం కలిసికట్టుగా ఉండి మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఎం సీనియర్ నాయకులు కొడాలిశర్మ మాట్లాడుతూ 20 లక్షల మంది డిపాజిటర్లు ఈ కంపెనీ బోర్డు తిప్పేయడంతో అనేకమంది ఆత్మహత్యలు చేసుకున్నారని, అగ్రిగోల్డ్ బాధితులకు నష్టపరిహారం అందేలా ప్రతి ఒక్కరూ వారి తరపున పోరాటాలు చేయాలని ఆయన కోరారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ మాట్లాడుతూ చిరు వ్యాపారస్తులు, కూలి పనులు చేసుకునే వారు ఎంతో కష్టపడి రూపాయి రూపాయి పోగేసుకుని దాచుకున్న అగ్రిగోల్డ్ సంస్థ బోర్డు తిప్పేయడం వల్ల అనేకమంది అనేక ఇబ్బందులు పడ్డారని, ఏజెంట్లుగా ఉన్నవారు కొంతమంది వారి ఆస్తులు అమ్మి మరీ ఖాతాదారులకు కట్టిన సందర్భం కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు, ఏఐటీయూసీ నాయకులు ఎర్రంశెట్టి ఈశ్వరరావు, రైతుసంఘం నాయకులు తుమ్మ చిన కొండయ్య, చేనేత సంఘం నాయకులు యక్కల పితాంబరధరరావు, కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్నను మరవద్దు : మంత్రి జోగి

విశాలాంధ్ర-పెడన: కులం చూడం, మతం చూడం, పార్టీ చూడం, కేవలం అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్నను మరవద్దని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ లబ్ధిదారులకు సూచించారు. పెడన మండలం చోడవరం గ్రామంలో శనివారం మంత్రి గడపగడపకు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి వారు పొందిన లబ్ధి పథకాల వారిగా వివరిస్తూ గ్రామస్తులు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మెయిన్‌రోడ్ అభివృద్ధితో పాటు, గాంధీ నగరం రోడ్డు, హరిజనవాడ రోడ్డు, నిర్మించాలని మంత్రిని కోరగా, గడపగడపకు కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకుని గుర్తించిన అభివృద్ధి పనులు ప్రతి సచివాలయ పరిధిలో 40 లక్షల వరకు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెడన ఎంపీపీ రాజుల పాటి వాణి, పెడన మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ గరికపాటి. చారుమతి, పెనుమల్లి సర్పంచ్ గరికిపాటి రామానాయుడు, ఎంపీడీవో వి రెడ్డయ్య, గ్రామ సర్పంచ్ గజ్జల సుధా, ఎంపిటిసి అనిల్, పిఎసి ఎస్ చైర్ పర్సన్ సత్యనారాయణ, పెడన మండల ప్రత్యేక ఆహ్వానితులు రాజులపాటి అచ్యుతరావు, స్థానిక నాయకులు మండల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నిరసన విజయవంతం

విశాలాంధ్ర-పెదపారుపూడి : ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం కృష్ణాజిల్లా కలెక్టరేట్ మచిలీపట్నం ధర్నా చౌక్‌లో సమస్యల పరిష్కారం కోసం 12 గంటలపాటు చేసిన నిరసన కార్యక్రమం విజయవంతమైందని డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రావెళ్ల వరుణ కుమార్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, జీవో 117ను వెంటనే రద్దు చేయాలనే ప్రధాన డిమాండ్లతో ఈ నిరసన కార్యక్రమం జరిగినట్లు ఆయన వివరించారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే ఆగస్టు నెలలోనే రాష్ట్రస్థాయిలో విజయవాడ కేంద్రంగా పెద్ద ఎత్తున బహిరంగ సభ, ధర్నా కార్యక్రమం నిర్వహించాలని ఆ సమాఖ్య నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల వ్యవహరిస్తున్న నిర్లక్ష్య పూరిత వైఖరిని సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని, అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని నాయకులు కోరారు. ఫ్యాప్టో రాష్ట్రస్థాయి ఆందోళనల కార్యక్రమాల్లో భాగంగా స్థానిక జిల్లా కలెక్టరేట్ ఎదుట శనివారం ఉపాధ్యాయుల ధర్నా 12 గంటల పాటు కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దుచేస్తామని అధికారంలోకి వచ్చిన పాలకులు, మాట తప్పారని పక్క రాష్ట్రాల్లో సీపీఎస్‌ను రద్దుచేసి పాత పింఛన్‌ను పునరుద్ధరిస్తుంటే, మన రాష్ట్రంలో పాత పింఛన్‌ను ఎందుకు పునరుద్ధరించరని వారు సూటిగా ప్రశ్నించారు. ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన మధ్య పాఠాలు చెప్తున్నారని, తీవ్రపని ఒత్తిడి, బోధనేతర పనుల మధ్య నలిగిపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య దక్కడం కష్టమని, స్వేచ్ఛాయుత వాతావరణాన్ని తరగతి గదిలో కల్పించాలని వారు ప్రభుత్వానికి విన్నవించారు. యాప్‌లో ఫోటోలు అప్‌లోడ్ చేయలేదని, మరుగుదొడ్ల ఫోటోలు తీయలేదని, ఆన్‌లైన్ పనులు చేయలేదని షోకాజ్ నోటీసులు ఇవ్వటంతో కూడా ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జీవో 117 పాఠశాల విద్యావ్యవస్థకు గొడ్డలి పెట్టులా మారిందని విద్యార్థుల సంఖ్య 6 లక్షల వరకు తగ్గిపోయిందని ఆ జీవో 117 తక్షణం రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో చైర్మన్ బి.లంకేశ్వరరావు, సెక్రెటరీ జనరల్ డి అశోక్‌కుమార్, ఎస్టీయూ నాయకులు కొమ్ము ప్రసాద్, శ్రీనివాస్, ఇమ్మానియేలు, యూటీఎఫ్ నాయకులు కేఏ ఉమామహేశ్వరరావు, కనకారావు, లెనిన్‌బాబు, ఏపీటీఎఫ్ నాయకులు కె. నాగ సోమేశ్వరమ్మ,విశ్వనాథ పల్లి సాంబశివరావు, ఈ.వీ.రామారావు, ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తమ్ము నాగరాజు జిల్లా నాయకులు కె. శేషగిరి, బీటీఏ నాయకులు మట్టారాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆద్యంతం అలరించిన మహిళా కవితోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ(కల్చరల్) : విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం (నరసం) ఆధ్వర్యంలో "వనితా వనం - కవితా సౌరభం" శీర్షికన శతాధిక కవయిత్రుల సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తలచుకుంటే అసాధ్యం అన్నది లేదని, అయితే ప్రస్తుత సమాజ పరిణామాలను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్ తరాలను తీర్చిదిద్దటంలో వారి గురుతరబాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన ప్రముఖ కవయిత్రులు డాక్టర్ కొలకలూరి ఆశాజ్యోతి (నల్లూరి రాజ్యలక్ష్మి స్మారక పురస్కారం), డాక్టర్ ఎస్.మస్తానమ్మ(జంగం రోశమ్మ స్మారక పురస్కారం) మందరపు హైమావతి (వల్లభుని సీతాదేవి స్మారకపురస్కారం)తోనూ, కె.సుబ్బలక్ష్మమ్మ, చివుకుల శ్రీలక్ష్మిను నరసం ప్రత్యేక పురస్కారాలతో ఘనంగా సన్మానించారు. సభకు అధ్యక్షత వహించిన అరుణ నరసం ఆశయాలను తెలిపారు. ప్రముఖ రచయిత్రి కుప్పిలి పద్మ, డాక్టర్ జి.వి.పూర్ణచంద్, గుత్తికొండ సుబ్బారావు, భూసురపల్లి వెంకటే శ్వరరావు, డాక్టర్ నూనె అంకమ్మరావు, డాక్టర్ చిన్న లక్ష్మీ కళావతి, డాక్టర్ పాతూరి అన్నపూర్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. మున్నంగి రాజకుమారి, డాక్టర్ దండెబోయిన పార్వతి, నూకతోటి శరత్ బాబు గీతాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో నున్న అంజారావు రాసిన స్త్రీ నిరుక్తం, తన్నీరు శశికళ రాసిన వెలుగు మొయిలు అనే పుస్తకాలను మండలి బుద్ధప్రసాద్ ఆవిష్కరించారు. తరపట్ల సత్యనారాయణ, వై.బుజ్జి గ్రంథ సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో 130 మందికి పైగా కవయిత్రులు తమ కవితా గానంతో అలరించారు. ఈ సభలో మహిళలకు సంబంధించిన జిల్లాలకు మహిళల పేర్లు వంటి అంశాలపై తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో నరసం ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, కళామిత్రమండలి అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, సభా నిర్వహణ , వ్యాఖ్యాతలుగా వ్యవహరిం చారు. ఈ కార్యక్రమంలో తమ నృత్యాలతో అలరించిన ఒంగోలుకు చెందిన చందూ డాన్స్ అకాడమీ చిన్నారులను కవయిత్రులను ఘనంగా సత్కరించారు.

స్వచ్ఛ సర్వేక్షన్-2023 ఫీడ్‌బ్యాక్‌లో పాల్గొనండి : కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : స్వచ్ఛ సర్వేక్షన్ 2023 ఫీడ్‌బ్యాక్‌లో నగర ప్రజలు పాల్గొనాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. 10వ డివిజన్ సాయిబాబా గుడి రోడ్డులోని 43వ వార్డు సచివాలయం పరిధిలో, 8వ డివిజన్ గాయత్రి నగర్‌లోని 64వ వార్డు సచివాలయ పరిధిలో, విజేత అపార్ట్మెంట్ స్వచ్ఛ సర్వేక్షన్ 2023 ఫీడ్ బ్యాక్ వెరిఫికేషన్ కమిషనర్ శనివారం పరిశీలించారు. సచివాలయల సిబ్బంది, వాలంటీర్లు వచ్చి స్వచ్ఛ సర్వేక్షన్ 2023 ఫీడ్‌బ్యాక్ వెరిఫికేషన్, డోర్ టు డోర్ ఓటర్ల వెరిఫికేషన్ పరిశీలించిన ఆయన స్వచ్ఛ సుర్వేక్షన్ 2023 లింక్‌లు పంపించి అభిప్రాయాలను సేకరించాలని సూచించారు.

ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులతో వైరస్ వ్యాప్తి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కాని వర్షాకాలం, చలికాలంలో ఉష్ణోగ్రత హెచ్చుతగ్గుల కారణంగా వేగంగా వ్యాప్తి చెందుతాయి. పిల్లలు ఈ వైరస్లలో వేటి నుండి అయినా ఫ్లూ బారిన పడవచ్చు. వారి నుంచి వేగంగా ఇంటి లో మొత్తం అందరూ ఫ్లూ బారిన పడవచ్చు. ఫ్లూ వైరస్ ముక్కు, గొంతు కొన్ని సార్లు ఊపిరితిత్తులకు సోకుతుంది. 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు, వృద్ధులు ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం కలిగించటంతో పాటుగా మరణానికి కూడా ఇది ప్రధాన కారణంగా నిలిచే అవకాశాలు వున్నాయి. 4ఇన్-1 టీకా తీసుకుంటే వ్యాప్తి నివారించవచ్చు.

ఐఐటీఎం ప్రవర్తక్‌తో జియువిఐ భాగస్వామ్యం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): హెచ్‌సీఎల్ గ్రూపు ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్ గీక్ నెట్‌వర్క్ ప్రైవేట్ లిమిటెట్, సివిల్, మెకానికల్ ఇంజనీర్ల కోసం ప్రత్యేకంగా క్రమబద్ధీకరించిన రెండు అద్భుతమైన కంప్యూటర్ ఎయిడెడ్ డిజైన్ కోర్సులను పరిచయం చేస్తుంది. ఈ ఇండస్ట్రీ సర్టిఫైడ్ ప్రోగ్రామ్‌లు ఐఐటీఎం ప్రవర్తక్, ఆటోడెస్క్‌లచే ఆమోదించబడ్డాయి అదే విధంగా తగు పైథాన్ నైపుణ్యాలను ఉపయోగించి రూపొందించిన అత్యాధునిక క్యాడ్ ఆటోమేషన్‌తో అభ్యాసకులను వారి వారి రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు సన్నద్ధం చేస్తాయి. జియువిఐ వినూత్న విధానమైన భాషా సమ్మేళనం అనేది ఈ కోర్సులలోఉన్న ప్రత్యేకత. ఈ ప్రత్యేకతే అభ్యాసకులు ఆంగ్లం, తమిళంలో కోడింగ్‌తో నిమగ్నమయ్యేలా నిజమైన బహుభాషా అభ్యసన అనుభవాన్ని ప్రోత్సహిస్తుంది.

ఆట, మాట, పాటకు మరణం ఉండదు

విశాలాంధ్ర-విజయవాడ(గాంధీనగర్) : ప్రజా యుద్ధనౌకగా పేరొందిన ప్రముఖ రచయిత కళాకారులు గుమ్మడి విఠల్ రావు(గద్దర్)సంస్మరణ సభ స్థానిక ప్రెస్ క్లబ్ నందు శనివారం సాయంత్రం జరిగింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి ప్రజా కళాకారులు, వాగ్గేయకారులు, బహుజన సంఘాల ప్రతినిధులు పాల్గొని నివాళులు అర్పించారు. గద్దర్ ను రచించి గజ్జెకట్టి గళం విప్పిన పాటలతో కవితలతో హోరెత్తించారు. తొలుత గద్దర్ చిత్రపటం కు పూల దండలతో నివాళులు అర్పించారు. బహుజన రచయితల వేదిక, అభ్యుదయ రచయితల సంఘం, దళిత మహాసభ తదితర సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆచార్యులు చల్లపల్లి స్వరూపరాణి ప్రసంగిస్తూ జీవితంలో అనేక ఆటుపోట్లను ఎదురొడ్డి నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి అణగారిన వర్గాల ఉన్నతి కోసం పాటుపడ్డారని అన్నారు.బుద్ధుడు, మార్క్స్, లెనిన్,మావో అంబేత్కర్, పూలే ఆలోచన విధానాన్ని ముందుకు నడిపించారని అన్నారు. ప్రత్యామ్నాయ సమాజం కోసం పాటుపడ్డారని అన్నారు. తంగిరాల సోనీ (బహుజన రచయిత వేదిక), మోతుకూరి అరుణకుమార్ (అరసం) శిఖా పేరురి మురళి కుమార్ ఎస్ఎస్‌సీ బోస్ (పౌర హక్కుల సంఘం) మాట్లాడుతూ పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించిన గద్దర్ చివరి రోజుల్లో ఎన్నికలను సమర్థించారని, చిన జీయర్ చేతిలో కాషాయ జండా ఉన్నట్టుగా గద్దర్ తన చేతిలో బుద్ధుడి పంచశీల జెండాలు పట్టుకుని నడిచారని గుర్తు చేశారు. సామాజిక సమస్యల్ని ఆకలింపు చేసుకుని తన సాహిత్యం వ్రాసారని మూఢ విశ్వాసాలకు స్వాములు బాబాలు, బూర్జువా పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ గజ్జె కట్టారని అన్నారు. ఆయన ఆదర్శాలను నేటి తరం కొనసాగించాలని అన్నారు. కార్యక్రమంలో శిఖా ఆకాష్, మల్లెల వెంకట్రావు,పంతగాని రమేష్ (ఏ బి ఎస్ పార్టీ),కృష్ణ (దళిత మహాసభ) కొరబండి బాబురావు, ఆర్ పిచ్చయ్య, ఆంధ్ర మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ రూరల్ మండలంలో హత్య

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ రూరల్ మండలం బొమ్ములురులో దారుణ హత్య జరిగింది. శనివారం రూరల్ మండలంలో మద్యం మత్తులో ఇద్దరి స్నేహితుల మధ్య జరిగిన గొడం కారణంగా గుత్తా సురేష్ (లడ్డు)(39)ను కరేటి చక్రధర్(చక్రీ) అనే వ్యక్తి మరి కొంతమందితో కలసి సీసాతో గొంతు కోసి హత్య చేసినట్లు సమాచరం. రూరల్ మండల పోలీసులు కేసు నమోదు చేసి హత్యకు గల కరణాలను సేకరిస్తున్నారు.

కుట్టు మిషన్లు పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ : రోటరీ శ్రీదుర్గ ఆధ్వర్యంలో పేద మహిళలకు, ఉపాధి నిమిత్తం పరమేశు బయోటెక్ కంపెనీ వారి సౌజన్యంతో 8 కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ కాలనీలోని అసిస్టెంట్ గవర్నర్ రవీంద్ర ఇంటి ఆవరణలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి, కార్యదర్శి టి.నాగేశ్వరరావు,క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మంటాడ వెంకన్న హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-పమిడిముక్కల: మంటాడలోని అలివేలుమంగా పద్మావతి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి మరియు శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో 14వ తేది సోమవారం భక్తులు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఆధ్వర్యంలో హుండీలు లెక్కింపు చేశారని కార్యనిర్వహణాధికారి మాధవీలత తెలిపారు. ఈ సందర్భంగా ఆసక్తి ఉన్న భక్తులు లెక్కింపు లో పాల్గొన వచ్చుని ఇ.ఓ.తెలిపారు.

వికృతి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-మచిలీపట్నం : జనసేన పార్టీ నాయకులు వికృతి శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు స్థానిక కోనేరు సెంటర్లో శనివారం జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు కేక్ కటింగ్ చేసి, అనంతరం నిరుపేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొట్టే వెంకట్రావు, వంపు గడవల చౌదరి, మధు, రాజశేఖర్, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి సాయం

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండలం మంగళాపురం సొసైటీలో సభ్యత్వం కలిగి ఇటీవల మరణించిన గొరిపర్తి శ్రీనివాసరావు కుటుంబానికి సొసైటీ తరపున రూ.10వేల సాయాన్ని శనివారం అందచేశారు. మృతుని భార్య నాగ కోటేశ్వరమ్మకు సొసైటీ చైర్పర్సన్ పేరం నాగిరెడ్డి సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సీఈవో చంద్ర రవికుమార్ పాల్గొన్నారు.

జంపా కృష్ణకిషోర్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : సైన్సు ప్రచారోద్యమ సైనికునిగా, విజయవాడ ఫిలిం సొసైటీ కార్యదర్శిగా,వి జయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ కార్యవర్గ సభ్యునిగా, ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక కార్యవర్గ సభ్యునిగా ఎనలేని సేవ చేసిన జంపా కృష్ణకిశోర్ ఆశయ సాధనకు కృషి చేయటమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అని కోట వెంకటేశ్వరరెడ్డి, చింతకాయల చిట్టిబాబు అన్నారు. కౌతా పూర్ణానందం కళావేదికపై జంపా కృష్ణ కిషోర్ సంస్మరణ సభ జరిగింది. ఆయన చిత్రపటానికి అంజలి ఘటించి తండ్రి ఆశయ సాధనకు ఆయన చూపిన బాటలోనే పయనిస్తామని ఆయన రెండవ కుమార్తె అరుణశ్రీ అన్నారు. సభలో జిలానిఖాన్, కె రమేష్, కెజె చంద్రరావులు పాల్గొన్నారు.

విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రిలో

మౌలిక సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర-విజయవాడ : మహిళా యువజన సంఘాల నేతలు పాత ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని మహిళా సమాఖ్య నగర ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ, నగర అఖిల భారత యువజన సమాఖ్య నగర కార్యదర్శి లంకా గోవింద రాజులు ప్రభుత్వ ఆసుపత్రిలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ వినయ్‌కుమార్‌ని కలిసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ విజయవాడ పాత గవర్నమెంట్ హాస్పిటల్ దుస్థితిలో మార్పు రాలేదని ప్రభుత్వం వచ్చి నాలుగేళ్లయిన ఈ దుస్థితి మెరుగు పడదని వైద్యరంగంలో నాడు నేడు అని ప్రచారం తప్ప చేసింది శూన్యమని చెప్పారు. 150 బెడ్‌లు ఉంచాల్సిన జీ+1 భవనంలో 240 బెడ్‌లు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. అప్పటికీ ఒకే మంచంపై నవజాత శిశువులతో ఇద్దరు బాలింతలు ఉంచాల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. 2018లో పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రసూతి వార్డు అదనపు నిర్మాణం కోసం 19 కోట్ల రూపాయలు మంజూరైనా పనులు మాత్రం జరగటం లేదన్నారు. కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలతో పాటు మంగళగిరి, కోదాడ తదితర ప్రాంతాల నుంచి గర్భిణీలు వస్తున్నారని ఆసుపత్రి సామర్థ్యాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర అధ్యక్షురాలు ఓర్సు భారతి, అఖిలభారత యువజన సమాఖ్య నాయకులు చందు పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఉద్యోగులు ఉద్యోగ విరమణ పొందిన తరువాత పెన్షన్ పొందటం వారి హక్కు అని సుప్రీంకోర్టు సైతం గతంలో స్పష్టం చేసిందని ఇది పాలకుల బిక్ష కాదని తక్షణం ఇచ్చి హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలి అని ఫ్యాప్టో జిల్లా చైర్మన్, ఏపీటీఎఫ్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాసిం డిమాండ్ చేశారు. ఫ్యాప్టో రాష్ట్ర నాయకత్వ పిలుపుమేరకు ఫ్యాప్టో యన్.టీ.ఆర్. జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం ధర్నా చౌక్‌లో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వారంలోగా సిపిఎస్ రద్దు చేస్తారని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట తప్పి పాత పెన్షన్ పునరుద్ధరించకుండా జిసిఎస్ విధానాన్ని తీసుకురావడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని చెప్పారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏ.పి.యన్.జి.ఓ జిల్లా అధ్యక్షులు ఏ విద్యాసాగర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం పోరాడక తప్పదన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి జరిగే ఉద్యమాలకు ఎన్జీవోల మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు.ఏపిటిఎఫ్ సీనియర్ నాయకులు పి. పాండురంగవరప్రసాదరావు మాట్లాడుతూ 117 జీవో వచ్చి సంవత్సరం కాలం గడిచిందని జీవో విడుదలైనప్పుడే ఉపాధ్యాయ సంఘాలన్నీ సంఘటితమై ఎదుర్కొని ఉంటే ఈ జీవో అమలయ్యేది కాదన్నారు. ఫ్యాప్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యస్.టి.యు రాష్ట్ర నాయకులు తిమ్మన్న మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులను మోసం చేయడమే కాక తీవ్రంగా అణిచివేస్తున్నది అని అన్నారు. పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ చర్యలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను ఎంతగా వేధిస్తున్న ప్రభుత్వాన్ని ఇంతకుముందు ఎన్నడూ చూడలేదని ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఫ్యాప్టో రాష్ట్ర నాయకులు ఇమామ్ బాషా మాట్లాడుతూ పిలుపును విజయవంతం చేసిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఫ్యాప్టో ఇచ్చే ఉద్యమాలకు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులను సమీకరించాలన్నారు. ఈ ధర్నాలో ఎస్టియు జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి బిక్షమయ్య అధ్యక్షులు అనురాగ ప్రసాద్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన శాఖ కార్యదర్శి సుందరయ్య జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీనివాసరావు, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు అరుణ డి టి ఎఫ్ సీనియర్ నాయకులు పి కృష్ణయ్య, ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు టి పూర్ణచంద్రరావు,ఓ.పి.డి.ఆర్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.హనుమంతరావు, జనసాహితీ రాష్ట్ర అధ్యక్షులు దివి కుమార్,సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

నిబద్ధత గల కమ్యూనిస్ట్, భూపోరాట నాయకురాలు, తొలితరం సీపీఐ నేత ఉలాస వెంకాయమ్మ మృతి

సీహెచ్ కోటేశ్వరరావు, బుద్దిరమేష్ నివాళులు

విశాలాంధ్ర-మైలవరం : మైలవరం మండలంలోని సీఆర్‌నగర్(పోరాటనగర్)లో నిబద్ధత గల కమ్యూనిస్ట్, భూపోరాట నాయకురాలు తొలి తరం సీపీఐ నేత ఉలాస వెంకాయమ్మ(90) శుక్రవారం సాయంత్రం తన నివాసంలో మృతి చెందింది. ఆదర్శ కమ్యూ నిస్ట్ భూపోరాట నేత అమర జీవి ఉలాస వెంకాయమ్మ ఉలాస మల్లయ్య సతీమణి. వీరికి ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు, పెద్ద కుమారుడు వెంకటేశ్వరరావు గత ఏడాది అనారోగ్యంతో మర ణించాడు, రెండోవ కుమారుడు మరియకుమార్ పోరాటనగర్ లో చురుకైన నాయకుడిగా పనిచేస్తున్నారు. వెంకాయమ్మ మరణవార్త విన్న సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు, సీపీఐ మైలవరం నియోజకవర్గ కార్యదర్శి బుద్దిరమేష్ మరియు సీపీఐ మండల, ప్రజాసంఘాల నాయకులు, ఇతర రాజకీయ పార్టీలు నాయకులు, గ్రామ ప్రజలు తరలివెళ్లి మృతదేహా నికి పులమాలవేసి, మృతదేహంపై సీపీఐ జెండా కప్పి కామ్రేడ్ వెంకాయమ్మ జోహా ర్లంటూ నివాళు లు అర్పించారు. శనివారం ఉదయం 11 గంటలకు పోరాటనగర్ ఆమెఇంటి వద్ద అశ్రు నయనాలతో అంతిమయాత్ర ప్రారంభమై 12 గంటలకు వారి ఆధీనంలో ఉన్న పోరాటభూమిలో అత్యక్రియలు పూర్తిచేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ తుమ్మలగుంట గన్నవరంలో కమ్యూనిస్టు కుటుంబానికి చెందిన అమరులు చమటా వెంకటేశ్వరరావు తిరుపతమ్మ దంపతులకు జన్మించిన వెంకాయమ్మ. జికొండూరు మండలం చిననందిగామ గ్రామంలో కమ్యూనిస్ట్ కుటుంబానికి చెందిన అమరజీవి ఉలాస ఎర్రవెంకయ్య తిరుపతమ్మల కుమారుడు సీపీఐ భూపోరాటాల నాయకుడు, ఉలాస మల్లయ్యకు సతీమణిగా భర్త ఏమాత్రం తీసిపోకుండా ఉద్యమాలలో పాల్గొని నాయకత్వం వహించి భూస్వాముల, అటవీశాఖ పోలీసులు దాడులకు ఢీకొన్న ధీరురాలని గుర్తుచేశారు. వెంకాయమ్మ మృతి సీపీఐ ఉద్యమాలకు, భూపోరాట ఉద్యమాలకు తీరనిలోటని అన్నారు. ఆమే నడచిన ఆదర్శ ఉద్యమాల బాటలో నడవమే నేటితరం ఆమెకు సమర్పించే నిజమైన నివాళులని కోటేశ్వరరావు తెలిపారు. ఆమె మృతికి సంతాపాన్ని, కుటుంబానికి సానుభూతిని తెలిపారు. గిరిజన సమాఖ్య జిల్లా నాయకుడు బాణావత్ పెదబాలు నాయక్, వైఎస్సార్‌సిపి నాయకులు భూక్య కృష్ణ, సీపీఐ ప్రజా సంఘాల నాయకులు, ఎం గురవయ్య, కె సీతయ్య, ఎం ఎలీషా, డి కన్నయ్య, కే నాగేశ్వరావు, కె రత్నకుమారి, బుజ్జి, సీతమ్మ, భూక్యా చినతావ్, భూక్యా అయ్యా తదితరులు పాల్గొన్నారు.

వెంకాయమ్మ(ఫైల్)

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో శనివారం జరిగిన రోడ్డుప్రమాదంలో ఒక మహిళ దుర్మరణం పాలయ్యారు. ఏలూరు జిల్లా చాట్రాయికి చెందిన గాడి విజయకుమారి(56) ఆమె భర్తతో కలసి టీవీఎస్ మోపెడ్‌పై విస్సన్నపేట వస్తుండగా, ప్రమాదం సంభవించింది. స్థానిక సత్తుపల్లి రోడ్డులో వీరి వాహనం అదుపు తప్పి పడిపోగా మృతురాలు ఎదురుగా వస్తున్న లారీ చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందారు. విస్సన్నపేట పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

బస్సుయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్) : రాష్ట్రాన్ని కాపాడండి దేశాన్ని రక్షించండి అనే నినాదంతో ఈనెల 17 నుండి సెప్టెంబర్ 8 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగే బస్సుయాత్ర జయప్రదం చేయాలని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. సీపీఐ 53, 37 డివిజన్ల కమిటీ, యువజన సమాఖ్య, మహిళా సమాఖ్య విస్తృత సమావేశం లెనిన్ భవనంలో కొట్టు విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కోటేశ్వరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. విజయవాడ నగరంలోని జరిగే సభ్యులు పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యవర్గ సభ్యులు కొట్టు రమణారావు, 37 డివిజన్ కార్యదర్శి శ్రీనివాసరావు, 53వ డివిజన్ మహిళా సమాఖ్య కార్యదర్శి బంక ఝాన్సీ లక్ష్మి, యువజన సమైక్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అడిగింది ఇవ్వకపోతే.. అడ్డంగా కోసేస్తున్నారు!

- బెజవాడలో రెచ్చిపోతున్న బ్లేడ్ బ్యాచ్
- ఒంటరిగా ఉన్నవారిపై వరుసగా దాడులు..
- భయాందోళనలకు గురవుతున్న జనం

బ్లేడ్ బ్యాచ్ దాడిలో గాయపడిన వాచ్‌మెన్ సింహాచలం, గాయపడిన సోను

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): నగరంలో బ్లేడ్ బ్యాచ్ రెచ్చిపోతోంది. తాము అడిగింది ఇవ్వకపోతే బ్లేడ్లు, కట్టర్లతో అడ్డంగా కోసేస్తోంది. ముఖ్యంగా ఒంటరిగా ఉన్నవారిని లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతోంది. ఇటీవల జరుగుతున్న వరుస ఘటనలు నగర వాసులను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. అయినా పోలీసులు పెద్దగా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇవీ వరుస ఘటనలు... 1)ఈనెల 3వతేదీన విజయవాడ పాయకాపురం దేవినేని గాంధీపురంలోని వైఎస్సార్ పార్క్ లో నిద్రపోతున్న వాచ్‌మెన్ పై బ్లేడ్ బ్యాచ్ దాడికి దిగింది. సింహాచలం చెవి కింద బ్లేడుతో కోసేశారు. జేబులోని డబ్బులు, ఫోన్లు తీసుకుని దుండగలు పరారైయ్యారు. 2) రూ.100 ఇవ్వలేదని బ్లేడ్ బ్యాచ్ దాడి చేశారు. ఈఘటన ఈనెల 5వతేదీన విజయవాడ అప్సరథియేటర్ వద్ద చోటుచేసుకుంది. బీహార్‌కు చెందిన సోను జీవనోపాధికి నగరానికి వచ్చాడు. అప్సర థియేటర్ వద్ద సినిమా చేసుకునేందుకు వెళ్లాడు. గుర్తుతెలియని దుండగులు రూ.100 అడిగారు. ఇవ్వలేదని చేతిలో ఉన్న బ్లేడ్‌తో రెండు చేతులు, బుగ్గల పై కోశారు. 3) నాలుగు రోజుల క్రితం విజయవాడ కేఎల్‌రావు నగర్‌లోని ఏడు కొండలపై ఓ యువకుడు పదునైనా వస్తువుతో దాడి చేశాడు. ఈ దాడిలో బాధితుడికి తీవ్రగాయాలైయ్యాయి. 4) తాజాగా ఫుడ్‌కోర్డ్‌లో ఐస్‌క్రీమ్ బండి చిరు వ్యాపారి పై బ్లేడ్ బ్యాచ్ సభ్యుడు దాడి చేశాడు. ఐస్‌క్రీమ్ డబ్బులు అడిగితే బ్లేడ్‌తో భుజం పై కోసేశారు.ఈదాడిలో అశోక్‌కుమార్‌కు గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మాచవరం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. 5) జరిగిన రెండు ఘటనల్లో ఒకే వ్యక్తి బ్లేడులతో దాడులకు దిగినట్లు సమాచారం. విజయవాడ అప్సర థియేటర్ వద్ద జరిగిన ఘటన. ఫుడ్ కోర్డ్‌లో ఐస్‌క్రీం విక్రయాలు చేసే చిరు వ్యాపారి పై దాడి. ఒకరే అని తెలిసింది. అర్ధరాత్రి అయితే బ్లేడ్ బ్యాచ్‌తో ప్రజలు భయందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైన నగర పోలీసులు బ్లేడ్ బ్యాచ్ సభ్యుల పై నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పేదలను మోసం చేస్తున్న సీఎం జగన్

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఈ భూ ప్రపంచంలో పదేపదే పేదవాళ్లను మోసం చేసిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది జగన్మోహన్ రెడ్డి ఒక్కరే అని జై భీమ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ ఆరోపించారు. శనివారం గాంధీనగర్ ఉన్న శ్రీరామ ఫంక్షన్‌హాల్‌లో ఆయన అధ్యక్షతన ఆర్ 5 జోన్‌లో ఇళ్ళ స్థలాలు పొందిన 47017 మంది నిరుపేద ప్రజలకు వారి సొంత నియోజకవర్గాల పరిధిలో 3 సెంట్లు స్థలాలు కేటాయించి డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆర్ 5 జోన్‌లో ఇల్లు కడితే ఇబ్బందులు తప్పవు అన్నారు. సుప్రీం కోర్టులో కేస్‌లు పెండింగ్‌లో ఉన్నాయని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వంకు తెలిపింది అయినా మొండిగా వెళ్ళి పేదప్రజలను మోసం చేశారన్నారు.

డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు మాట్లాడుతూ కోర్టు తీర్పులు తెలిసి కూడా చెల్లని పట్టాలు ఇచ్చి బడుగు, బలహీన వర్గాలను మోసం చేశారన్నారు. అమరావతి స్థానిక పేదలకి, బయట పేదలకీ మధ్య రాజకీయ ప్రయోజనం కోసమే రచ్చ కుట్ర చేశారన్నారు. రాజధానికి 33 వేల ఎకరాలు భూము లిచ్చిన రైతులు 1332 రోజుల నుంచి దీక్షలు చేస్తుంటే వారిపై జగన్ రెడ్డి దాడులు చేయిస్తున్నారన్నారు. రైతులకు అభివృద్ధి చేసిన ప్లాంట్లు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించిన ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. రైతుల ద్రోహి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన నాటి నుండి రైతులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ముఖ్యంగా అమరావతి రైతులకు ఒక కులాన్ని అంటగట్టి వారిపై విషం కక్కుతున్నారన్నారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి మాట్లాడుతూ పేదల ఇళ్ల నిర్మాణం పేరుతో భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపిం చారు. అమరావతి మీద కడుపు మంటతో దాని మీద బురద జల్లే కార్యక్రమము పెట్టుకున్నారన్నారు. అమరావతి రైతులు నిజంగా రాజధాని కోసం త్యాగం చేశారు.ఈ సైకో ముఖ్యమంత్రి ఆర్-5 జోన్ తీసుకువచ్చి అక్కడున్న అన్ని జోన్లను నాశనం చేసారన్నారు. అమరావతి రైతు ఐ.కా.స నాయకులు జి. తిరుపతిరావు మాట్లాడుతూ అమరావతిలో అభివృద్ధి జరిగినట్లు అయితే అది రాష్ట్రం మొత్తానికి విస్తరిస్తుందన్నారు. డిటిపి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ తెలంగాణ లోని కోకపేట్ భూముల వెలమును అమరావతి అభివృద్ధితో పోలుస్తూ గత ప్రభుత్వ ప్రతి పాదనలుచేసిందన్నారు. జగన్ ప్రభుత్వం దానిని కొనసాగించినట్లు అయితే అంత కాకపోయినా ఇంచు మించు అదే స్థాయిలో అమరావతి భూములు పలికేవి అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రాగానే అమరావతి మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్‌పి ఛైర్‌పర్సన్ గద్దె అను రాధ, అమరావతి బహుజన జెఎసి నాయకులు చిలక బసవయ్య, కాంగ్రెస్ నాయకులు కొలనుకొండ శివాజీ,చెవుల కృష్ణాంజనేయులు బిజెపి నాయకులు దేవానంద్, మల్యాద్రి, కె.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట నియోజక వర్గ సమస్యలు పరిష్కారానికి చర్యలు

రాష్ట్ర హోంశాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి తానేటి వనిత

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జగ్గయ్యపేట నియోజక వర్గ సమస్యలు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని రాష్ట్ర హోంశాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి తానేటి వనిత తెలిపారు. ఇటీవల భారీ వర్షాలకు పాడైన రహదారులు, తాగునీటి పైప్‌లైన్లు, కాలువ గట్లు పనులు తక్షణం చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జగ్గయ్యపేట నియోజక వర్గం అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశాన్ని మంత్రి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నాలుగేళ్ళుగా వలెంటీర్లు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటిని గుర్తించి అర్హతున్న ప్రతి లబ్ధిదారునికి వివిధ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. వివిధ కారణాల వల్ల అర్హతుండి పథకాలు అందని వారిని గుర్తించి వారికి కూడా సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. స్వయం సహాయ సంఘాల సభ్యులకు వైఎస్సార్ చేయూత ద్వారా పాడిగేదెల కొనుగోలును జగ్గయ్యపేట, నందిగామ మార్కెట్ నుంచి కొనుగోలు చేయాలని, నియోజక వర్గంలో అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, డీఆర్‌వో కే.మోహన్‌కుమార్, జడ్పీ సీఈవో జ్యోతిబసు, ఆర్డీవో ఆర్.వీరభద్రరావు పాల్గొన్నారు.

గ్రామాలకు తాగునీటిని అందిస్తున్న అల్ట్రాటెక్ సిమెంట్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో అతిపెద్ద సిమెంట్, రెడీమిక్స్ కాంక్రీట్ కంపెనీ అయిన అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్, తమ యొక్క సమీకృత సిమెంట్ తయారీ యూనిట్ బాలాజీ సిమెంట్ వర్క్స్ ద్వారా, సమీపంలోని ఎనిమిది గ్రామాలను కవర్ చేస్తూ ఆరు ప్రదేశాలలో మొత్తం ఆరు రివర్స్ ఆస్మాసిస్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసింది. ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడకు కేవలం 90 కిలోమీటర్ల దూరంలో, ఎన్టీఆర్ జిల్లాలో, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో నెలకొల్పబడింది.

CHANGE OF NAME

I, **RAYABHARAPU SANTHI SREE** (Old name), **W/o. RAYABHARAPU SRINIVASA RAO,** aged 44 years D.No.4-141, Postoffice road, water filter Bed, Netaji nagar, Gollapudi, Vijaya wada Rural, NTR Dist. AP. 521225. have changed my name to **RAYABHARAPU SANTHI SRI** (New name) Henceforth, I will be Called & Know as **RAYABHA RAPU SANTHI SRI.**

విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఎస్సీ వర్గీకరణ ధ్యేయంగా త్వరలో చేపట్టబోయే మాదిగల విశ్వరూప మహాసభను విజయ వంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్ర పోగు సురేష్ మాదిగ పిలుపునిచ్చారు. నియోజకవర్గాల పర్యటనలో భాగంగా శని వారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ వర్గీకరణ బిల్లు ఈ వర్షాకాల సమావేశాల్లోనే ప్రవేశపెట్టి అమోదించాలని డిమాండ్ చేశారు. బిజెపి ఇచ్చిన హామీని అమలు చేసి మాట నిలుపుకొవాలన్నారు. త్వరలో ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రతి మాదిగ పల్లెల పైనా ఉందన్నారు. మహాసభను జయప్రదం చేయటం ద్వారా చిరకాల కోరిన అయిన ఎస్సీ వర్గీకరణ సాధించుకోవటానికి ప్రతి మాదిగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు లింగాల నరసింహులు మాదిగ, ఎన్‌టీఆర్ జిల్లా ఇన్‌చార్జి కూచిపూడి సత్యం, బయ్యారపు రాజేశ్వరరావు,మంద వెంకటేశ్వరరావు,ఎంద్రాతి కోటేశ్వరరావు, జి.సుజాత నాయుడు, కాంపాటి వెంకటేశ్వరరావు,నూకపోగు ఏసు,ఇసుకపల్లి చిట్టిబాబు,తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈలను డిజిటలైజ్ చేసిన అమెజాన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశం పట్ల తమ నిబద్ధతలో భాగంగా అమెజాన్ ఇండియా ప్రకటించిన వాగ్దానాలకు సంబంధించి సాధించిన అంశాలను పంచుకుంది. దాదాపు 62 లక్షల మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ లను మొత్తం మీద డిజిటలైజ్ చేయడం జరిగిందని, దాదాపు 8 బిలియన్ డాలర్ల ఎగుమతులను చేయటం ప్రారంభించిందని, ఇప్పటి వరకు భారతదేశంలో 13 లక్షల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను సృష్టించిందని కంపెనీ వెల్లడించింది. అమెజాన్ ఒక కోటి ఎంఎస్ఎంఈలను డిజిటలైజ్ చేస్తామని, మొత్తం మీద 20 బిలియన్ డాలర్ల ఎగుమతులను చేయటంతో పాటుగా 2025 నాటికి భారతదేశంలో 20 లక్షల ఉద్యోగాలను సృష్టిస్తామని ప్రతిజ్ఞ చేసిందని అమెజాన్ ఇండియా ఇండియా కన్స్యూమర్ బిజినెస్ కంట్రీ మేనేజర్ మనీష్ తివారీ తెలిపారు.

నాయీబ్రాహ్మణుల జోలికొస్తే ప్రతిఘటన తప్పదు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : నాయీబ్రాహ్మణుల కులాన్ని కించపరుస్తూ తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వారికి తగిన బుద్ధి చెప్పటంతో పాటు అడుగుఅడుగున్న ప్రతిఘటిస్తామని నాయీబ్రాహ్మణ నాయకులు హెచ్చరించారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో రాజకీయ పార్టీలకు అతీతంగా నాయీ బ్రాహ్మణ సంఘాల నాయకులు సమావేశంల నిర్వహించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో నాయకులు ఎం.సూర్యనారాయణ మాట్లాడుతూ తాడిపత్రి మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి నాయీ బ్రాహ్మణ కులాన్ని కించపరుస్తూ ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా ఒక మీడియా చానెల్‌లో తన అహంభావం,అహంకారాన్ని ప్రదర్శించటం సభ్య సమాజం సిగ్గుపడే విధంగా ఉందన్నారు.ఆయన తన విధానం మార్చుకోక పోతే తగిన బుద్ధి చెప్పవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సిద్ధవటం యానాదయ్య, నాయీబ్రాహ్మణ యువజన రాష్ట్ర అధ్యక్షులు ఇంటూరి బాబ్జి,నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు,నవ సమాజ్ అధ్యక్షులు సుందరపల్లి గోపాలకృష్ణ, కార్యదర్శి గుంటూరుపల్లి ఉమామహేశ్వరరావు, నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ద్రాక్షారపు సూరిబాబు,నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పివి రమణయ్య, డైరెక్టర్స్ మల్కాపురం కనకారావు,ఎం.శ్రీనివాసులు, ఉప్పుమావులూరి నాగలక్ష్మి,కాపవరపు శ్రీదేవి,తెలంగాణ నాయి బ్రాహ్మణ ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాదు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై జాతీయ పతాకం రెపరెపలాడాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలోని ప్రతి ఇంటిపై జాతీయ పతాకం రెపరెపలాడాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. నాభూమి నాదేశం నేల తల్లికి నమస్కారం, వీరులందరికీ వందనం కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13వ తేదీ నుంచి 15 వతేదీ వరకు అన్ని గృహ సముదాయాలు, వ్యాపార సంస్థలుల్లో జాతీయ జెండాను ఎగురవేసేలా తగిన చర్యలు తీసుకునేందుకు జిల్లాలోని అన్ని మున్సిపల్, మండల పరిషత్ అధికారులకు సూచనలు జారీ చేయటం జరిగిందని తెలిపారు. జాతీయ జెండా ఎగురవేయటంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించి విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

CHANGE OF NAME

I, **VOLIPALLI THIRUPATHI RAO,** S/o. Volipalli Suryanarayana, D.No:1-36, Shikaruganji, Shikaruganji, Vizianagaram-535578, Andhra Pradesh. My Originalname is **Volipalli Thirupathi Rao,** But in my Passport my name was mentioned as **Volipalli Tirupathi Rao.** So **Volipalli Thirupathi Rao and Volipalli Tirupathi Rao** and one and the same person.

7వ అదనపు జిల్లా కోర్టు- విజయవాడ నందు

O.S. No. 401/2016 &
I.A. No. 683/ 2016 in O.S.No. 401/2016

బిట్వీన్:
గంగిశెట్టి శివ రామకృష్ణ .... వాది
మరియు
వల్లురుపల్లి సీతమహలక్ష్మి & ఇతరులు ... ప్రతివాదులు

3వ ప్రతివాది:
కేతినేని సూర్య కుమారి, భర్త. పొట్లూరి గంగాధరరావు, హిందూ, వయస్సు సుమారు 56 సంవత్సరాలు, గృహిణి డి.నెం.9-153, పోరంకి గ్రామం, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా.

నోటీసు

శ్రీ కోర్టు వారి ఆదేశాల ప్రకారం పైన పేర్కొన్న కేసులో మీరు ది.28-08-2023 ఉదయం 10.30 గంటలకు వ్యక్తిగతంగా లేదా మీ న్యాయవాది ద్వారా తప్పకుండా వాయిదాకి హాజరై మీ సంజాయిషీ దాఖలు చేయవలెను అని, అట్లు చేయని యెడల మీ పరోక్షంలో కేసు నిర్ణయించ బడుతుంది అని గౌరవ కోర్టు వారు ప్రతివాదికి ఆదేశాలు జారీచేసారని ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియచేయడం జరుగుతుంది.

తదుపరి వాయిదా తేదీ: 28-08-2023

గంగిశెట్టి ఉమాశంకర్,
అడ్వకేట్
విజయవాడ

విజయవాడ
తేది.13-08-2023

PUBLIC NOTICES

I am Under instructions of our client M/s. The Gandhi Co-op. Urban Bank Ltd., Vijayawada-2, Rep. by its Secretary to issue the Public Notice

Smt. Thammisetty Ramana, Wife of Yedukondalu of Machavaram, Vijayawada-4, took loan by mortgaging her house property bearing D.No. 32-35-33/5 situated in Zamindar Street, Machavaram, Vijayawada-4 with our client on 04-11-2019 and she died subsequebtkt, Thereafter the debt was cleared off. Sura Shulamathi took possession of the property as legatee by virtue of the will dated 23-05-2022 executed by her. Now she claims for return of title deeds from our Bank basing on the said "Will"

Notice is hereby given to the Public who wants to raise objection against execution of the will referred to above. Time or compliance with this Public notice is given for 10 days from the date of the Public Notice.

B.Koti Reddy, B.Sc., B.L.
B.S. Ratnakar Reddy, B.Com., B.L.,
Advocates,
Ammana Estates,Governorpet, Vijayawada
Ph.: 2432799, 2451050, 9490148504

Vijayawada
Dt. 12-08-2023.

PUBLIC NOTICES

I am duly instructed by The Gandhi Co-op. Urban Bank Ltd., Vijayawada - 2, Rep. by its Secretary to issue the following Public Notice

Schedule of Immovable Property

An extent of 40sq.yeards of site and house therein situate in R.S. No.63P to 69 of N.S.C. Bose Nagar, Kundavari Kandrika, Vijayawada City, vide Plot No. 1670, bearing Door No. 78-28-35A being **Bounded by : East** : Plot No.1671, **South** : Road, **West** : Plot No.1669, **North** : Plot No. 1701

The said house property was acquired by Gundlapalli Jayapaul, son of Prakasam of N.S.C. Bose Nagar, Kundavari Kandrika, Vijayawada City under Registered Sale Deed dated 20-02-2004 (5329/2004) executed by Vijayawada Municipal Corporation. He represented to our client that he lost the original sale deed. He offered to mortgage the said property with our "Bank" showing certified copy of the sale deed.

So, if any person has any grievance against his offer, he/ she may send his / here objections in writing within 10 days from the date of publication of the notice either to me or to the "Bank"

B.Koti Reddy, B.Sc., B.L.
B.S. Ratnakar Reddy, B.Com., B.L.,
Advocates,
Ammana Estates,Governorpet, Vijayawada
Ph.: 2432799, 2451050, 9490148504

Vijayawada
Dt.12-08-2023.

ప్రకటన

మా క్లయింట్స్ యన్.టి.ఆర్.జిల్లా, తిరువూరు మండలం, ముష్టికుంట్ల గ్రామం, ఆంజనేయస్వామి గుడి దగ్గర, డోరు నెం. 3-13 కాపురస్తులు **గద్దె జానకి రామయ్య** గారి కుమారుడు 1 **గద్దె రామకృష్ణ** గారు మరియు గుంటూరు జిల్లా.. చేబ్రోలు మండలం, శలపాడు, డోరు నెం. 12-81.రు కాపురస్తులు **జాస్తి (లేటు) కిరణ్ బాబు** గారి కుమారుడు **జాస్తి గోపి** గార్ల నంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది.

మా క్లయింట్స్ ఇరువురి కలసి దిగువ షెడ్యూలులో ఉదహరించిన ఆస్తిని కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, కానూరు, డోరు నెం.8-4-205రు, జయదుర్గా టవర్స్, సెకండ్ ఫ్లోరు, ఫ్లాటు నెం.205 కాపురస్తులు కడియం వెంకటాచారి గారి భార్య కింతాడ శివకామేశ్వరి గారి నుండి కొనుగోలు చేయుటకు విక్రయ ఖరారు అగ్రిమెంటును వ్రాసు కొని యున్నారు. సదరు అమ్మకంపై లేక షెడ్యూలు ఆస్థిపై ఎవ్వరికైనా హక్కులు గానీ, ఆక్షేపణలు గానీ, అభ్యంతరములు గానీ, క్లైమ్‌లు కానీ, ఎటువంటి జప్తులు గానీ, దావాలు గానీ వున్నచో మాకు యీ ప్రకటన వెలువడిన తేదీ నుండి ఏడు దినములలో రిజిస్టర్ పోస్టు విత్ ఎక్నాలెడ్జిమెంటు ద్వారా తెలియపరచవలెను. దరిమిలా వచ్చే ఎట్టి క్లయిములు గానీ, అభ్యంతరములు గానీ మా క్లయింట్సుపై ఎంత మాత్రము బైండు చేయజాలవని ఇందుమూలముగా తెలియజేయుటమైనది.

షెడ్యూలు : ఏ-షెడ్యూలు : కృష్ణాజిల్లా, పటమట సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా పెనమలూరు మండలం, కానూరు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన కానూరు గ్రామ రీ. సర్వే నెం. 230/3 రు దాఖలా చ.గ. 2392 లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు :** గోగినేని వెంకటేశ్వరరావు గారు లోగడ యితరులకు విక్రయించిన ఆస్తి **దక్షిణము :** బందరు రోడ్డు **పడమర :** రాజశ్రీ టవర్స్ వారి ఆస్తి **ఉత్తరం :** సగినేల జోసఫ్ గారు లోగడ యితరులకు విక్రయించిన ఆస్తి

యీ నాలుగు హద్దుల మధ్య చ.గ. 2392 లు లేక చ.మీ. 2000 రు స్థిరాస్తి నివేశన స్థలములో జాయింటు అనిర్దిష్టపు హక్కు అనగా చ.గ.30 లు లేక చ.మీ. 25.083 ర్లు స్థిరాస్తి నివేశన స్థలమున్నూ

బి-షెడ్యూలు : సదరు ఏ-షెడ్యూలు దాఖలా మొత్తము స్థలములో విజయవాడ-గుంటూరు తెనాలి పట్టణాభివృద్ధి సంస్థ వారి యఫ్.డిస్/ఆర్.సి.జి.నెం.సి-8-717/1997 రుగా అప్రూవల్ కాబడిన ప్లాను ప్రకారం నిర్మించబడిన జయదుర్గా టవర్స్ నందలి సెకండ్ ఫ్లోరులోని ఫ్లాటు నెం.205 రుకు **హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై **దక్షిణం :** ఓపెన్ టు స్కై **పడమర :** కారిడార్ **ఉత్తరం :** ఓపెన్ టు స్కై

యీ నాలుగు హద్దుల మధ్య చ. అ. 617 లు స్లింతేరియా గల గ్రామ పంచాయితీ వారి డోరు నెం.8-4/205 రు, అసిస్మెంటు నెం. 1347, సెకండ్ ఫ్లోరులోని ఫ్లాటు నెం. 205, అందులకు అమర్చబడిన యావత్తు కలవ కట్టడములు ఎలెక్ట్రిక్, బాత్రూమ్స్ వగైరాలతో సహా అందలి యావత్తు వసతులతో సహా.

G. SIVA PRASADA RAJU, B.Com., B.L.,
ADVOCATE & NOTARY
23-5-6, Vandanapu Vari Street,
Satyanarayanapuram, VIJAYAWADA-520 011
Cell: 9948084840